విశాలాంధ్ర ప్రాంతీయం
గుంటూరు, బాపట్ల, పల్నాడు

పంచాయతీల ఆర్థిక ప్రణాళిక తయారీపై శిక్షణ

విశాలాంధ్ర-పొన్నూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జీపీడీపీ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీ ప్రణాళికల తయారీపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో భవనం మారుతి శేషమాంబ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంచాయతీ ఉద్యోగులు, ఉన్నతాధికారులు గ్రామాలకు అవసరమైన ప్రజా మౌలిక వసతులపై సమగ్ర పరిశీలన చేసి నిధులు అవసరం తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, గతంలో ఆగిపోయిన ప్రస్తుతం అవసరమైన పనులపై సమీక్ష జరిపి సమగ్ర నివేదికను మండల కార్యాలయానికి అందించాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రణాళికల తయారీ, తదితర అంశాలపై ఈఓపీఆర్డీ శివసుబ్రహ్మణ్యం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : ముగ్గు రోడ్‌లో కరెంటు 'షార్ట్ సర్క్యూట్' జరిగి కటికల ఎస్తేరి రాణి ఇంట్లో ఫ్రిడ్జ్, బీరువా, గ్యాస్ పొయ్యి. బట్టలు, సామాన్లు మొత్తం కాలి బూడిదయ్యాయి. ఈ విషయాన్ని వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి దృష్టికి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ తీసుకెళ్లారు. స్పందించిన ఆయన బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరుకులు బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిట్ర శశి, రామచంద్రపు సతీష్, మొండితోక మార్క్ పాల్గొన్నారు.

పేదలను ఆదరించడం మన కర్తవ్యం

విశాలాంధ్ర-గుంటూరు : సమాజంలోని పేదలను ఆదరించడం ప్రతిఒక్కరీ కర్తవ్యమని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి పలకలూరి శివరావు అన్నారు. స్థానిక మంగళదాస్‌నగర్‌లో నివాసం ఉంటున్న సత్యగోమేశ్వరి పిల్లలను పోషించే స్తోమత లేక ఇబ్బందులుపడుతున్న విషయం తెలుసుకున్న ఆర్యసమాజం కార్యకర్తలు పల్లూరి సదాశివరావు, కల్లూరి మురళీధరరావు, నల్లమోతు రామారావు, పలకలూరి శివరావు, రావుల రంగారావు, చావలి వెంకటస్వామిలు శుక్రవారం స్వయంగా ఆమె ఇంటికి వెళ్లి బియ్యం, నగదు అందజేశారు. ఈ సందర్భంగా శివరావు మాట్లాడుతూ సత్యగోమేశ్వరి కుమార్తె కనకదుర్గకు పుట్టుకతో రెండు కళ్ళు, చేతులకు వేళ్ళు లేవని, భర్తను ఒక ప్రమాదంలో కోల్పోవడం జరిగిందన్నారు. తాను పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని సీహెచ్ వెంకటసుబ్బారావు, షేక్ సైదా సహకారంతో సహాయం అందజేసినట్లు తెలిపారు.

దేశ భక్తే 'సివిల్స్' విజయ రహస్యం

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ విభాగం బీఏ ఐఏఎస్ కళాశాల వారు నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అద్దంకి శ్రీధర్ బాబు ప్రసంగించారు. సివిల్ సర్వీసెస్‌లో విజయం సాధించడం ఎలా? అనే విషయంపై విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ఈ దేశం నాది, నా మాతృదేశం చాలా గొప్పది, నా దేశ పౌరులకు నాకు చేతనైనంతగా సేవచేయాలనే విధంగా ఆలోచన చేయాలని అన్నారు. కేవలం పుస్తకాలలో తలమునకలై 12, 15 అంటూ గంటలు లెక్కపెట్టుకుని చదవడమే కాకుండా చదువుతున్న విషయం మీద సంపూర్ణ స్పష్టత, పూర్తి అవగాహన కలిగివుండటం విజయానిక సోపానం అవుతుందన్నారు. ప్రతి అంశంపట్ల లోతైన అవగాహనను పెంచుకుని, ఆత్మవిశ్వాసంతో ముందుకెళితే విజయం తథ్యమన్నారు. విద్యార్థులు సివిల్ సర్వీసెస్ సంబంధమైన అనేక విషయాలపై తమ సందేహాలను శ్రీధర్ బాబును అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, ఎంహెచ్ఎస్ విభాగ డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, విభాగాధిపతి డాక్టర్ కేఎస్ వెంకటేశ్వర కుమార్, ఉపవిభాగ అధిపతి డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేముల అచ్చేశ్వరరావుకు సత్కారం

విశాలాంధ్ర-తెనాలి : శక పురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం నిన్నే పెళ్ళాడుతా చిత్రం ప్రదర్శించారు. రోజుకొక కళాకారుడికి సత్కారం చేస్తున్న సందర్భంలో రంగస్థల సీనియర్ కళాకారుడు వేముల అచ్చేశ్వరరావును తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ ప్రముఖుడు ఈదర వెంకట పూర్ణచంద్, నిడమానూరు వెంక టరత్నం, తాళ్ళూరి సూర్యనారాయణ, వెనిగళ్ళ నారాయణ శివప్రసాద్, వసం తం అశోకవర్ధన్‌లు సత్కరించారు. కార్యక్రమలో అయినాల మల్లేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, మాదల కోటేశ్వరరావు, గోనుగుంట్ల కన్నా పాల్గొన్నారు.
బూత్ లెవల్ సమా వేశంలో బిఎల్‌వోలు, తహశీల్దార్ పాటో కలదు.

ఓటు నమోదు తొలగింపులపై దరఖాస్తులు అందజేయాలి



విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలో ఆయా గ్రామాల్లో ఓటరు నమోదు, చేర్పులపై త్వరిత గతిన దరఖాస్తులను అందజేయాలని తహశీల్దార్ పద్మనాభుడు కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండలంలోని బీఎల్‌వోలతో కొత్త ఓటరులు, మార్పు చేర్పులు, తొలగింపులపై సమీక్షా సమావేశం శుక్రవారం జరిగింది. మండలంలోని ఆయా గ్రామాల్లో మృతి చెందిన ఓటరుల జాబితా సమాచార వివరాలు సేకరించి ఫారం-7 దరఖాస్తులు పూర్తి చేసి వారంలోగా తొలగింపు చర్యలు చేపట్టాలని, అదేవిధంగా మార్పులపై-8ఫారం దరఖాస్తులు పూర్తి చేయాలని, అర్హత గల కొత్త ఓటరుల చేర్పులకు ఫారం-6 దరఖాస్తులను పూర్తి చేసి త్వరగా తహశీల్దార్ కార్యాలంలో అందించాలని తహశీల్దర్ సూచించారు. కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 లక్షలు ఇచ్చే వరకూ పోరు..

జగనన్న కాలనీల్లో అసంపూర్తిగా పనులు
లబ్ధిదారుల ఆందోళన ప్రభుత్వానికి పట్టదా
7న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా
సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల

విశాలాంధ్ర-దుగ్గిరాల : పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న కాలనీ వాసులు ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు వారికి అండగా సీపీఐ పోరాటాన్ని కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాలలోని జగనన్న కాలనీలను సీపీఐ బృందం శుక్రవారం సందర్శించింది. ఈ సందర్భంగా కాలనీలో తిరుగుతూ అసం పూర్తిగా నిలిచిన ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం జంగాల మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ప్రతి పేదవానికి ఇంటి స్థలాలు ఇస్తామని, ఇల్లు కూడా కట్టిస్తామని, రిజిస్ట్రేషన్ కూడా చేస్తామని ఊదరగొట్టిన జగన్‌మోహన్ రెడ్డి నేడు ఆ హామీని విస్మరించారన్నారు. జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలు మీరే చేసుకోవాలంటూ ఇంటికి రూ.1.80 ఇస్తామంటూ పేదలపై మోయలేని భారాన్ని వేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెరిగిన ఇనుము, ఇసుక, ఇటుక ధరలతో ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలతో ఇంటి నిర్మాణం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. చాలీచాలని నిధులతో ఇంటి నిర్మాణం చేపట్టడంతో నేడు అవి పూర్తికాక అసంపూర్తిగా మిగిలాయన్నారు. చొన్ని చోట్ల పిల్లర్లకే పరిమితం కాగా కొన్ని చోట్ల వేసిన రాడ్లు తప్పుపట్టి ఉన్నాయని చెప్పారు. ఇళ్లు కట్టుకోవాలంటే పేదలు నరకం అను భవిస్తున్నారన్నారు. చాలా మంది లబ్ధిదారులు రూ.1.80 లక్షలు సరిపోవని, రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతున్నారన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం జగనన్న కాలనీవాసుల గోడు వినడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు కట్టుకోకపోతే స్థలం స్వాధీనం చేసుకుంటామని బెదిరిస్తున్నారని, పేదలు ఇళ్ళు నిర్మించుకోకపోతే పార్టీ కార్యకర్తలకు స్థలాలను ఇచ్చే విధంగా వైసీపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. మిమ్మల్ని నమ్మి రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మంది ఆశతో ఎదురుచూస్తున్నారని, జిల్లాలో ఎక్కడా కూడా జగనన్న కాలనీలు పూర్తి కాని పరిస్థితి కనబ డుతుందన్నారు. కాలనీవాసుల విషయంలో ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల గోడు విని పించేందుకు సీపీఐ సిద్ధమైందని, దానిలో భాగంగా ఈ నెల 7వ తేదిన దుగ్గిరాల తహశీల్దార్ కార్యా లయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు న్యాయం జరగకపోతే భవిష్యత్తులో భారీ ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ధర్నా కార్యక్రమంలో మండలంలోని లబ్ధిదారులు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు యార్లగడ్డ శివయ్య, తుమ్మపూడి గ్రామ కార్యదర్శి షేక్ కరిముల్లా, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాలకు ఆశాదీపం పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర-గుంటూరు : అట్టడుగు వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యుల్ని చేయాలని అప్పుడే ఆ వర్గ ప్రజల జీవితాలు మెరుగు పడతాయన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అణగారిన వర్గాల ప్రజలకు ఆశాదీపంలా కనిపిస్తున్నాడని జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర రావు అన్నారు. రెల్లి కులస్తులను అసెంబ్లీలోకి ఆహ్వానిస్తున్నాను అంటూ ప్రకటించిన పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియ జేస్తూ రాష్ట్ర రెల్లి యువత నాయకుడు సోమి ఉదయ్ ఆధ్వర్యంలో స్థానిక కొండా వెంకటప్పయ్య కాలనీలో పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తొలుత చుట్టుగుంట దగ్గర నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి వడ్రాణం మార్కండేయ బాబు మాట్లాడుతూ తాను రెల్లి కులాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రకటించిన పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతీ రెల్లి కులస్తుడు గుండెల్లో పెట్టుకున్నారన్నారు. ఇన్నాళ్లు రాజకీయ పార్టీలు కులాలను విడదీస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలతో అణగారిన వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ అణగారిన వర్గ ప్రజల్లో తాము కూడా అధికారంలో భాగస్వామ్యం అవ్వాలన్న ఆలోచనే రాకుండా ఇన్నా ళ్లూ అన్ని రాజకీయ పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరించాయని విమర్శించారు. సమాజంలో రెల్లి కులస్తులు చేసే విధులు ఎంతో అమూల్యమైనవని వారు భగవంతుడు రూపంలో ఉన్న మనుషులుగా ప్రతీఒక్కరూ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘ నాయకులు సోమి శంకరరావు, వీర మహిళ పాకనాటి రమాదేవి, అడపా మాణిక్యాలరావు, నారదాసు ప్రసాద్, బందారు రవీంద్ర, బుడంపాడు కోటి, మెహబూబ్ బాషా, చెన్నా శ్రీకాంత్, ముత్యాల వెంకటేశ్వర్లు, దొంత నరేష్, మధు నాయక్, సోమి శ్రీను, షర్ఫుద్దీన్, త్రిపుర, సుంకే శ్రీనివాస్, అజయ్, నాగార్జున, కోలా అంజి, భూషణం, భూషయ్య, దాసరి వెంకటేశ్వర్లు, పుల్లంసెట్టి ఉదయ్, పులిగడ్డ గోపి, నవీన్ బందెల, కోనేటి ప్రసాద్, వడ్డె సుబ్బారావు, పురాణం కుమార్, ఇల్లా శేషు, మధులాల్, మిరియాల వెంకట్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఉచిత మెగా వైద్య శిబిరం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక ప్రగతినగర్‌లోని మసీదు వద్ద హోప్‌విన్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తారని హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, గైనకాలజిస్ట్ డాక్టర్ షమ సుల్తాన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో అవసరపడిన వారికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు విజ్ఞాన మందిరంలో జరిపించాలి

విశాలాంధ్ర-గుంటూరు : శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 5వ సెమీ క్రిస్మస్ వేడుకలు జరపాలని ది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటైషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పెద్ది రోజాకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ యూనియన్ అభ్యర్థన మేరకు నాలుగేళ్లుగా గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నారని, అయితే కరోనా ప్రభావం వలన రెండు సంవత్సరాలు ఈ వేడుకలు జరుపలేదని అన్నారు. ఈసారైనా వేడుకలను విజ్ఞాన మందిరంలో జరిగేలా చూడాలని కోరారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నగరపాలక సంస్థలో ఏర్పాటు చేయాలన్నారు. 2023 ఏప్రిల్ 14 తేదికి విగ్రహావిష్కరణ జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగరపాలక సంస్థ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి రాయపూడి కోటిబాబు, కోశాధికారి నాగిపోగు సుమన్, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పొడిగించాలి

విశాలాంధ్ర-పొన్నూరు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు జీవో కాలం పది సంవత్సరాలు ఇంప్లిమెంట్ అయిందని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు గూడవల్లి గంగాధర్ అన్నారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు ఇంకా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడలేదని దీని సందర్భంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు చట్టం ఇంకో పదేళ్లపాటు అమలు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

సమగ్ర భూసర్వే సహసోపేత నిర్ణయం: ఆర్కే

విశాలాంధ్ర-దుగ్గిరాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కోట్ల రూపాయలు ఖర్చు చేసి నేటి అధునిక టెక్నాలజీని వినియోగించి భూ హక్కు పత్రాలను అందజేయడం శుభపరిమాణమని మంగళగిరి శాసనసభ్యులు రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని శృంగారపురం గ్రామంలో శుక్రవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ సమగ్ర భూ సర్వే పథకం సాహసోపేత నిర్ణయమన్నారు. బ్రిటీష్ కాలం నాటి సర్వే రికార్డులు ప్రకారమే ఆస్తులను కాపాడు కుంటున్నారు. గతంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేక ప్రజలు ఇబ్బందులుపడుతున్న గత ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. ప్రజల ఆస్తులను పరిరక్షించడం కోసం ఎల్‌పీఎం, పీపీఎం రెండు కేటగిరీలుగా విభజించి పత్రాలు అందజేయడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆస్తులు సంబంధించిన పత్రాలు సాధారణ కాగితం రూపంలో గొలుసు కట్టు చేతిరాతల వల్ల ప్రజలు ఇబ్బందు లుపడ్డారని, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి భావితరాలకు ఉపయోగపడేలా భూ హక్కు పత్రాలు అందజేస్తున్నట్లు తెలియజేశారు. మిగిలిన గ్రామాల్లో కూడా సమగ్ర భూ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, జడ్పీటీసీ సభ్యులు మేకతోటి అరుణ, ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, ఎంపీటీసీ సభ్యులు కూచిపూడి సురేష్, సర్పంచ్ కొండూరు సుధారాణి, తహశీల్దార్ మల్లేశ్వరి, ఎంపీడీవో కుసుమ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎస్సీ, ఎస్టీల ఆర్థిక న్యాయం కోసం సబ్‌ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సబ్‌ప్లాను ఆమోదించి దశాబ్ద కాలం పూర్తయిన సందర్భంగా దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ ఆధ్వర్యంలో స్థానిక అరుణాల్‌పేటలోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను సెక్షన్ 2 ప్రకారం ఈ చట్టం పది సంవత్సరాల తరువాత రద్దు కానుందని, అయితే ఆ చట్ట కాల పరిమితిని తొలగించి యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చట్టంలోని సెక్షన్ (22) 1 ప్రకారం సబ్‌ప్లాన్ బడ్జెట్ పర్యవేక్షణకు జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని, సబ్‌ప్లాన్ అమలు కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ బాల బాలికలకు ప్రత్యేక గురుకుల డిగ్రీ కళాశాల నిర్మాణానికి రూ.100 కోట్లు నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత 8యేళ్లుగా సబ్‌ప్లాన్ నిధులు వినియోగంపై సామాజిక తనిఖీని నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప, బడ్జెట్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ రమణమూర్తి, దళిత మహిళా నాయకురాలు ఎం.హేమలత, సూర్యుడు పార్టీ అధ్యక్షులు ఈమని చంద్రశేఖర్, జనం పార్టీ అధ్యక్షులు కమ్మంపాటి ఆనంద్ కుమార్, ఎస్సీ, ఎస్టీ గుంటూరు జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బందెల శ్రీనివాసరావు, గూడవల్లి గంగాధర్, జొన్నలగడ్డ శ్రీకాంత్, దాసరి థామస్, కేజీఎఫ్ ఫౌండేషన్ అధ్యక్షులు కందుల జార్జి, దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యోహాను పాల్గొన్నారు.

తెలుగు నాటకం ఒక జీవనది: భూసురపల్లి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు నాటకం ఒక జీవనది అని, ఇంకిపోయినట్టే ఉంటుంది గానీ నిరంతరం ప్రవహిస్తూనే ఉంటుందని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుంటూరు విశా లాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై శుక్రవారం సాయంత్రం 'తెలుగు నాటకం-తొలి రోజులు'అనే సాహిత్య సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రు లు నాటకాన్ని ఆదరించినంతగా మరే కళను ఆదరించలేదని అన్నారు. బళ్ళారి రాఘవాచారి వంటి నటులు లాగే ఆంధ్ర జాతి కీర్తి జగద్విఖ్యాతి పొందిందని కొనియాడారు. జార్జ్ బెర్నార్డ్ షా, రవీంద్రనాద్ ఠాగూర్ వంటి మహా మహుల మన్ననలు పొందిన కళ తెలుగు నాటకం అని వివరించారు. కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, ధర్మవరం రామకృష్ణమాచార్యులు, పోలాచలం శ్రీనివాసరావు, చిలకమర్తి లక్ష్మీ నరసింహ పంతులు, వేదం వెంకట్రాయ శాస్త్రి, తిరుపతి వెంకట కవులు, బలిజేపల్లి లక్ష్మీకాంతం తదితర ఎందరో మహానుభావులు నాటకాన్ని రాసి అజరామరమైన కీర్తి సాధించారని ప్రశంసించారు. నట శిక్షకులు వెలిదండ్ల గోపాలకృష్ణ మాట్లాడుతూ బళ్ళారి రాఘవాచారి, స్థానం నరసింహారావు, రఘురామయ్య, పి.సూరి బాబు, బందారు రామారావు తదితర ఎందరో మహా నటులు తెలుగునాట నాటక కళను అద్భుతమైన స్థాయిలో నడిపించారన్నారు. సాహిత్య సభకు అధ్యక్షత వహించిన నాటక రచయిత నుసుము నాగభూషణం మాట్లాడుతూ 1880లో ఆరంభమైన ఈ నాటకం ఓ ప్రవాహంలా ప్రేక్షకులను రజింపచేస్తుందన్నారు. లలిత కళలు ఎన్ని ఉన్నా ప్రదర్శనతో కూడిన రంగస్థల కళలు అజరామరంగా వర్ధిల్లుతూనే ఉంటాయని పేర్కొన్నారు. అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సభలో గుంటూరు విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ ముర కొండ మల్లిఖార్జునరావు, సాహిత్య కవులు, సాహిత్యాభిలాషులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు : శనివారం సాయంత్రం ఆరున్నర గంటలకు గుంటూరు న్యూమిస్మాటిక్ అండ్ ఫిలాటలిక్ సొసైటీ కార్యదర్శి ఎంవీఎస్ ప్రసాద్ నిర్వహణలో అరసం జిల్లా కార్యవర్గ సభ్యులు బుల్లా రవి కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తారు.

ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తాడికొండ : పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వర్‌రావు కోరారు. మండల పరిధిలోని లాం గ్రామంలో జరుగుతున్న జగనన్న ఇళ్లనిర్మాణ పనులను శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన రూ.1.80 లక్షలు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. చాలా గ్రామాల్లో నిర్మాణ పనులు మందకోడిగా సాగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి గుర్రం కొండ సత్యానందం, సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకరరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, SRIKANTHA AJAY KUMAR, Previsouly called, SRIKANTHA AJAYA KUMAR, S/o Ahammad Ali, D.No:7-16, Chinna Panja Street, Mangalagiri, Near Old Bus Stand, Guntur District. I have changed my name to SRIKANTHA AJAY KUMAR. Here after my name is known as SRIKANTHA AJAY KUMAR.

నేటి యువతకు జీవీకే స్ఫూర్తిదాయకం..

విశాలాంధ్ర-తెనాలి : ప్రజలు, కార్మిక కర్షకుల కోసం తెనాలి డివిజన్‌లో జీవితాంతం కృషి చేసిన మహోన్నతుడు జి.వి.కృష్ణారావు అని ఏఐటీయూసీ తెనాలి అధ్యక్షులు గురుబ్రహ్మం చెప్పారు. తెనాలి సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ తెనాలి ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ప్రజా నాయకుడు జి.వి.కృష్ణారావు వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు ఏఐటీయూసీ మాజీ అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. గురుబ్రహ్మం మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో జి.వి.కృష్ణారావు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకునిగా, జిల్లా సీపీఐ కార్యదిర్శగా నెల నెలా అన్ని ప్రజా సంఘాల వారిని కలసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారన్నారు. తెనాలి మిల్లు ఓనర్సు సైతం కృష్ణారావు సలహాలు తీసుకుని కార్మికుల జీతభత్యాలను పెంచేవారన్నారు. అసంఘటిత కార్మికులను ఐక్యం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జి.వి.కృష్ణారావు స్ఫూర్తితో నేటి యువతరం ప్రజల కోసం పనిచేసే నాయకులుగా ఎదగాలన్నారు. అధ్యక్షత వహించిన బొల్లిముంత కృష్ణ మాట్లాడుతూ రేయనక పగలనకా ఏక్షణంలో కార్మికుల సమస్యలున్నా జి.వి.కె. పాల్గొనేవారని చెప్పారు. ఆయన రాకతో వేల సంఖ్యలో కార్మికులు పాల్గొనేవారన్నారు. తెనాలి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు మాట్లాడుతూ పేద ప్రజలతో పాటు కార్మిక వర్గ సంక్షేమానికి నిరంతరం శ్రమించిన అమరజీవి జి.వి.కె. అన్నారు. అందరితో కలుపుగోలుగా ఉండేవారని ఆయన జీవిత విశేషాలను వివరించారు. పోస్టల్ నాయకులు యు.సత్య నారాయణ మాట్లాడుతూ ఆయన స్ఫూర్తితో ఏఐటీయూస్సీని బలోపేతం చేయాలన్నారు. ఇస్కఫ్ నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ జి.వి.కె. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది అసంఘటిత రంగ కార్మికులను ఐక్యం చేసిన ఘనత ఆయనకే దక్కుతుం దన్నారు. సభ మౌనం పాటించి జోహార్లు పలికారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి గాయకులు విప్లవ గేయాలను ఆలపించారు. కార్యక్ర మంలో ఏఐటీయూసీ నాయకులు మునిపల్లె శ్రీకాంత్, కొరియో గ్రాఫర్ శశికిరణ్, జె.వి.ఎస్. రాంబాబు, జి.వెంకటేశ్వరరావు, కె.మహేష్, కె.సురేష్‌బాబు, కె.సత్యశివరాం, యం.సుధాకర్, కె.ప్రవీణ్‌కుమార్, ఎస్.అనిల్‌కుమార్, జె.శ్రీధర్, దప్పుల దళం అధ్యక్షులు రవి, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా బాలిక మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణంలోని సీతానగరం బోటు యార్డు వద్ద ఉన్న పుష్కర బాధితుల కాలనీలో ఉన్న మున్సిపల్ బాత్రూమ్‌లో మైనర్ బాలిక గురు వారం సాయంత్రం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. బాలిక తల్లి దుర్గ తాడేపల్లి బైపాస్‌లోని హోటల్‌లో పనిచేస్తారని, ఏమైందో తెలియదు గానీ నందిని నిన్న తల్లి వెంట హోటల్ పనికి వెళ్లలేదు. నిన్న ఉదయం 10 గంటల సమయంలో బాలిక తల్లి వారి ఇంటి సమీపంలో ఉన్న ప్రార్థన మందిరంలో వదిలి హోటల్ పనికి వెళ్లింది. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉన్న బాలిక సాయంత్రం కాలనీలోని బాత్రూమ్‌లోకి వెళ్లి తన చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని, కొన ఊపిరితో ఉన్న ఆమెను స్థానికులు క్రిందకు దింపి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా, ఈ లోపు ప్రాణం పోయినట్టు తెలియ వచ్చింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలతో విషయం తెలుసుకున్న తాడేపల్లి పోలీసులు రాత్రి ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. గత రెండు వారాల క్రితం అమరారెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన మైనర్ బాలిక కూడా విజయవాడ ఓ ప్రైవేటు ఆసు పత్రిలో చికిత్స పొందుతూ అనుమానాస్పదంగా మృతి చెందటం, మృతురాలిని రాత్రి వేళల్లో ఖననం చేయటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో వరసగా జరిగిన మైనర్ బాలికల మృతిపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించి లోతుగా విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధి ప్రణాళికలపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2023-24 సంవత్సరానికి సంబంధించి మండలంలో వివిధ రకాల అభివృద్ధి పనులపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు ఈ నెల 1వ తేది నుంచి 7వరకు వారం రోజులు పాటు ప్రభుత్వం సూచనల మేరకు ఎంపీడీవో దాసరి అనురాధ అధ్యక్షతనలో జరుగుతున్న ఒక్కరోజు శిక్షణా కార్యక్రమంలో భాగాంగా 2వ రోజు జరిగిన కార్యక్రమానికి మెడిటేషన్ ట్రైనర్ వెన్నం మాధవి పాల్గొని అభివృద్ధి మరియు వివిధ సాధికారతలు సాధించాలంటే శ్వాస మీద ధ్యాస ఉండాలని ఏకాగ్రతతో ధ్యానం పాటిస్తే పూర్తి ప్రశాంతతను పొందుతామని అప్పుడే అభివృద్ధి ప్రణాళికల సాధికారత సాధ్య పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన 113 తాళ్ళూరు గ్రామ కార్యదర్శి ఎ.నాగ వెంకట సత్యానంద్, మరియు ఐకెపి ఎపియం సుజాత వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు శిక్షణా తరగతుల గురించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజలతో భాగస్వాములై అందుబాటులో ఉన్న వనరులతో అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు.

GUNTUR ENGINEERING COLLEGE
(now managed by KITS)
(Approved by AICTE & Affiliated to JNTUK, Kakinada)
NH – 5, Yanamadala, GUNTUR – 522 019, website: www.gecg.in
Ph.No: 9951713366, 9908978444, 9866953399, 9030089039

EAPCET-2022 SPOT ADMISSIONS
Spot admissions shall be conducted for B.Tech courses for the vacancies in the branches mentioned below on 05/12/2022 at 10AM in college campus, as per the guidelines of the Convenor, APEAPCET-2022.
B.Tech -- ECE, CSE, CSE (Artificial Intelligence and Machine Learning) & CSE (Data Science)
Sd/- PRINCIPAL

UNIVERSAL
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Affiliated to JNTUK, Kakinada & Approved by AICTE, New Delhi)
Dokiparru(V), Medikondur(M), Guntur Dist, A.P. 522438
Website: www.ucet.edu.in Email: ucetguntur@gmail.com,
Ph: 0863-2291231, Fax: 0863 - 2291111

APPGECET -2022 SPOT ADMISSIONS
Interested and eligible candidates who have not taken admission sofar are required to attend institutional **Spot Admissions** along with all original certificates on **05/12/2022 at 10:00 A.M.** in the College office. Admission process is as per the guidelines issued by Convener, **APPGECET-2022.** Candidates admitted under spot Admission are not eligible for tuition fee reimbursement.
Date: 02-12-2022 PRINCIPAL

UNIVERSAL
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY
(Affiliated to JNTUK, Kakinada & Approved by AICTE, New Delhi)
Dokiparru(V), Medikondur(M), Guntur Dist, A.P. 522438
Website: www.ucet.edu.in Email: ucetguntur@gmail.com,
Ph: 0863-2291231, Fax: 0863 - 2291111

AP- ICET - 2022 SPOT ADMISSIONS
Interested and eligible candidates who have not taken admission sofar are required to attend institutional **Spot Admissions** along with all original certificates on **07/12/2022 at 10:00 A.M.** in the College office. Admission process is as per the guidelines issued by Convener, **APICET-2022.** Candidates admitted under spot Admission are not eligible for tuition fee reimbursement.
Date: 02-12-2022 PRINCIPAL

జగనన్న ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ : సీపీఐ వినుకొండ నియోజక వర్గ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న కాలనీల్లో సీపీఐ బృందం పర్యటించింది. ముఖ్యఅతిథిగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ పాల్గొన్నారు. జగనన్న కాలనీలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఇళ్లులేని పేదలందరికీ స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. పట్టణాలలో సెంటు, గ్రామాలలో సెంటున్నర ఇచ్చిందని అన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో అనేక రూపాలలో పోరాటాలు నిర్వహించిందని గుర్తు చేశారు. స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక తోడ్పాటును అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు నీటిమూటలయ్యాయని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 సరిపోక లబ్ధిదారులు అల్లాడుతున్నారన్నారు. ఇల్లు నిర్మించుకోకపోతే తిరిగి స్థలాలను స్వాధీన పరుచుకుంటామని అధికారులు బెదిరిస్తున్నారన్నారు. ఇల్లు నిర్మించుకోలేక వారి వేధింపులు తట్టుకోలేక అల్లాడుతున్న పేద ప్రజలకు సీపీఐ వెన్నుదన్నుగా నిలిచి పోరాటానికి సిద్ధమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 5వ తేదీన మున్సిపల్ కార్యాలయాల వద్ద, మండల తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేస్తామన్నారు. లబ్ధిదారులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి లబ్ధిదారులకు రూ.5 లక్షలు చెల్లించాలని, లేదా ఇళ్ళు అయిన నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల జనవరి మాసంలో సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా అధికారులను, మంత్రులను ఘెరావ్ చేసి కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సీపీఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పక్కా గృహాలను నిర్మించి ఇస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక రూ.1.80 లక్షలు మాత్రమే ఇస్తూ ఇళ్లు నిర్మించకపోతే ఇంటి స్థలం వెనక్కు తీసుకుంటామని బెదిరిస్తున్నారని, లబ్ధిదారులందరూ పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్, నూజళ్ళ మండల కార్యదర్శి ఏ.పవన కుమార్, బొల్లాపల్లి మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు షేక్ కిశోర్, చీరాల అంజయ్య, సాంబయ్య, రమణయ్య, షేక్ మస్తాన్, కొప్పరపు మల్లికార్జున, అజయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా జయప్రదం చేయండి: మేకపోతు

విశాలాంధ్ర-మాచర్ల: నాటి టిడిపి ప్రభుత్వంలో పూర్తయిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇవ్వకుండా నేటి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ, రెవెన్యూ కార్యాలయాల ముందు చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ మాచర్ల ఏరియా సెక్రటరీ మేకపోతు శ్రీనివాసరెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని సాగర్ రోడ్డులో నిర్మించిన టిడ్కో ఇండ్లను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో 90 శాతానికి పైగా ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కానీ ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు లబ్ధిదారులకు ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం జాప్యం చేయటం దుర్మార్గమన్నారు. ప్రతి పేదవానికి సొంత ఇంటి కలను నెరవేరుస్తామంటూ ప్రగల్భాలు పలికే నేటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇండ్ల నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1.80లక్షలతో సరిపెట్టడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని, జగనన్న కాలనీలకు సుమారు ఇంటికి రూ.5లక్షలు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్రంట్‌లైన్ వర్కర్లకు శిక్షణ

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 2023-24 సంవత్సరానికి సంబంధించి గ్రామ అభివృద్ధి ప్రణాళికపై ఎంపీడీఓ పి.మాధురి ఆధ్వర్యంలో ఫ్రంట్‌లైన్ వర్కర్లకు మీటింగ్ హాలులో శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ నెల 2 నుంచి 8వరకు శిక్షణా తరగతులు విడతలవారీగా జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల హనుమంతు రావు, మండల స్పెషల్ ఆఫీసర్, ఈఓపీఆర్‌డీ లింగాపురం, పెద్దమద్దూరు, లేమల్లే, కిర్లంపూడి ఫ్రంట్‌లైన్ వర్కర్లు పాల్గొన్నారు.

మౌలిక వసతులపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర-రెంటచింతల: గ్రామాలలో మౌలిక వసతుల కల్పనపై సర్పంచులు దృష్టిసారించాలని ఎంపీపీ చౌడేశ్వరీ కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ కార్యాలయంలో జరిగిన 2023-24 ఏడాదికి అంచనా బడ్జెట్ తయారీపై సర్పంచులు, ఎంపీటీలు, అధికారులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. గ్రామాలకు, మండలాలకు వచ్చే ఆదాయ వనరులను పరిశీలించి ఆ నిధుల నుండి పారిశుద్ధ్యం మంచినీరు, విద్యుత్తు తదితర అంశాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి గ్రామసభ ఆమోదంతో ఉన్నతాధికార్లకు నివేదిక పంపాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గౌసియాబేగం, ఉపాధ్యక్షుడు శౌర్రెడ్డి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-శావల్యాపురం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ అధ్యక్షులు సమక్షంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి పేరుమీనా సీతారామయ్య తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలియజేశారు.

5న హనుమద్వ్రతం

విశాలాంధ్ర-యద్లపాడు : బోయపాలెం గ్రామం జాతీయ రహదారి-16కు పక్కన వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో ఈ నెల 5న 18వ హనుమద్వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం హనుమాచార్యులు తెలిపారు. వ్రతంలో పాల్గొను దంపతులు ముందుగా 9441453762 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. 4 తేదీ ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమౌతాయని, ఒంగోలుకు చెందిన పరాంకుశం సాయి వ్రత యజ్ఞీకులుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-నూజెండ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంట సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే బొల్లా మండలంలోని తలార్లపల్లి సచివాలయ పరిధిలోని దాట్లవారిపాలెం గ్రామంలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి మూడేళ్లలో వారి కుటుంబానికి పదకాల ద్వారా ఎంత ఆర్థిక ప్రయోజనం కలిగిందో వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసు కుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు పలు సంక్షేమ పథకాలు నేరుగా అందుతుంటే ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుంటే చంద్రబాబు, టీడీపీ నేతలు నీచమైన రాజకీయాలు చేస్తూ, సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడమ్ జయరామిరెడ్డి, జడ్పిటిసి సభ్యులు జడ్డా సుబ్బులు రామయ్య, మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ జిలాని భాష, తహసిల్దార్ మధుబాబు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం బాలరెడ్డి, నూజెండ్ల సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి, గుర్రపునాయుడుపాలెం సొసైటీ చైర్మన్ పారా వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు కంచర్ల బాబు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, వంగూరి ప్రసాదు, జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర-మాచర్ల: ప్రతి వ్యక్తి ప్రేమ, దయ, కరుణ తో పాటు సహాయం చేసే గుణం కలిగి ఉన్నప్పుడే వారిపై ప్రభువు కృప కలిగి ఉంటుందని సువార్త బోధకులు వేల్పుల దానియేలు అన్నారు. పట్నంలోని లెప్రసీ కాలనీలో పలువురు పేదలకు పాస్టర్ రావద్దు సహకారంతో ఏర్పాటు చేసిన రంగుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా దానియేలు మాట్లాడుతూ పేదలకు సహాయం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతరం ప్రార్థన నిర్వహించారు. కార్యక్రమంలో దైవ సేవకులు టి నరసింహారావు, బాలస్వామి, అంబేద్కర్, ఏ అహరోన్, ఆలేటి రాబర్ట్, నర్ర యోగి రాములు, వేల్పుల ఏసుదాసు, మాగులూరి మార్క్, దాసి స్టీవెన్, తాటి కాశయ్య, కొమ్ము ప్రభాకర్, కుక్కమూడి దయానంద్, ఆరుమూళ్ళ పేతురు, నన్నే పోగు శేఖర్, ఏలియా చారి, ఆలేటి రాజు, ఓర్సు కృపారావు. కాలనీవాసులు పాల్గొన్నారు.

వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణములోని 5వ వార్డు విద్యానగర్‌లో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' పోస్టర్‌ను పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, పట్టణ టీడీపీ నాయకులతో కలిసి ఆవిష్కరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికుల సమస్యలు, యువత, నిరుద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మిరప పంటలో తగిన జాగ్రత్తలు తీసుకోండి

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని గొట్టిపాళ్ళ గ్రామంలోని మిరప పొలాలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.జె జెన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ మిరప పంటలు నల్ల తామర పురుగు ఉధృతి ఎక్కువగా ఉందని దీని నివారణకు రైతులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వేప పిండిని భూమిలో చల్లి కలియ దున్నాలని చెప్పారు. అలాగే పైపాటుగా పదివేల పిపిఎం వేప నూనెను పిచికారి చేయాలని సూచించారు. ప్రతి ఎకరాకు పసుపు నీలిరంగు గమ్ ప్యాడ్లను ఎకరానికి 60 చొప్పున పేరులో ఏర్పాటు చేయాలన్నారు. పై మందులు పిచికారి చేసేటప్పుడు ఉద్యానవన శాఖ అధికారిని సంప్రదించి తగు సూచనలు తీసుకోవాలని అన్నారు. బొబ్బర్ తెగులు ఆశిస్తున్నట్లయితే తొలి దశలోనే వ్యాధి లక్షణాలున్న మొక్కలను పీకి వేసి వాటిని తగలబెట్టాలన్నారు. గట్లపై కలుపు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏవో సురేష్, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో హరిత రాయబారులు కీలకం

విశాలాంధ్ర-శావల్యాపురం : పరిశుభ్రతను మెరుగుపరచటంలో హరిత రాయబారుల పాత్ర ఎంతో కీలకమైనదని మండల ప్రత్యేక అధికారి, డిఎల్డివో మూలే వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలోని కారుమంచి గ్రామంలోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీడీఓ పేరుమీన శీతారామయ్యతో కలసి ఆయన పరిశీలించి, హరిత రాయబారులతో సమావేశమై వారి జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో భాగంగా వారితో కలసి కాఫీ తాగారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లను పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో హరిత రాయబారుల పాత్ర చాలా ముఖ్యమైందని, వారందరూ గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ తడి, పొడి చెత్తలను వేరుచేసి పంచాయతీలకు సంపదను సమకూర్చున్నారని అన్నారు. వారందరికీ ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాపురపు విశ్రాంతం, పంచాయతీ కార్యదర్శి దారివేముల రవీంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గీతమ్స్‌లో నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ టెస్ట్

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని మెయిన్ బజార్‌లో గల గీతమ్స్ గ్లోబల్ మైండ్స్ స్కూల్ నందు శుక్రవారం సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్(ఎస్.ఓ.ఎఫ్) ఆధ్వర్యంలో 2022-23 విద్యాసంవత్సరానికి గాను నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ టెస్ట్(ఎన్.ఎస్.ఓ) నిర్వహించారు. ఈ టెస్ట్ నందు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు ఒలంపియాడ్ టెస్ట్‌కు హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఒలంపియాడ్ల వలన విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి, పోటీ తత్వం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా నూతన ఆవిష్కరణలపై ఆసక్తి చూపుతారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : ఈ నెల 7,8 తేదీల్లో ఒంగోలు నగరంలో జరుగుతున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బూదాల చిన్న అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభల గోడపత్రికను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బూదాల చిన్న మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం కనీస పనికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, మున్సిపల్‌లో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజనీరింగ్ అనుబంధ సంఘాలైన వాటర్ స్కీం, అటెండర్స్, వాచ్‌మెన్, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు కొండ్రముట్ల సుభాని, ఆరు వందనం, ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పెద్దేటి స్వామి, కార్యదర్శి గాలయ్య, నాగూరు, నాగరాజు, రవి, రాముడు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్‌గా కీర్తి

విశాలాంధ్ర-కారంపూడి: మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్‌గా పని చేస్తున్న కీర్తిసుధాస్రవంతి డిప్యూటి తహశీల్దార్‌గా ఉద్యోగోన్నతి పొందారు. శుక్రవారం తహశీల్దార్ శ్రీనివాస్ నుంచి ఆమె ఉద్యోగోన్నతి పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నాలుగేళ్లుగా ఆర్ఐగా పనిచేసిన చోటనే డిప్యూటి తహశీల్దార్‌గా పని చేసేందుగా అవకాశం రావడం అనందంగా ఉందని తెలిపారు. పలు సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటు సేవలు అందిస్తానని తెలిపారు. ఆమెను తహశీల్దార్ శ్రీనివాస్, వీఆర్వోల సంఘ అధ్యక్షుడు పసుపులేటి సైదులు, వీఆర్వో కోటేశ్వరరావు, కార్యాలయం సిబ్బంది అభినందించారు.

కళాసృజనాత్మకతపై అవగాహన

విశాలాంధ్ర-కారంపూడి: విద్యార్థుల్లో కళాసృజనాత్మకతపై అవగాహన కల్పించేందుకు ఆర్ట్స్,క్రాఫ్టింగ్ పోటీలను నిర్వహించామని శ్రీవివేకానంద లిటిల్ చాంప్స్ కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు కళా రంగాలపై అవగాహన, ఆసక్తి కల్పించాలన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు వారు గీసిన బొమ్మలను, తయారు చేసిన వస్తువులను ప్రదర్శించి ఆనందించారన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ సత్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం

విశాలంధ్ర-పిడుగురాళ్ల: గుత్తికొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, గుత్తికొండ బిళం, ముఖద్వారాలను శుక్రవారం నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ జంగాకృష్ణమూర్తిలు శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గుత్తికొండలో అభివృద్ధి మిగిలిన గ్రామాలకు మార్గదర్శకమని, ప్రభుత్వ పథకాలను అర్హులైన అందరికి అందిస్తున్న ప్రభుత్వాన్ని అందరూ అభినందించాలన్నారు. ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి , ఎమ్మెల్సీ జంగాలు మాట్లాడుతూ సచివాలయాల ఏర్పాటు దేశంలోనే మన రాష్ట్రం మొదటి వరుసలో ఉందని, పేదవారికి గ్రామస్థాయిలోనే పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. ఒక్క అవకాశాన్ని ముఖ్యమంత్రి జగన్‌కు, ఎమ్మెల్యేగా తనకు, ఎమ్మెల్సీగా జంగా కృష్ణమూర్తికి లభించటం కార్యకర్తల కష్టమేనన్నారు. గత ప్రభుత్వ హాయంలో లబ్దిదారుల ఎంపిక మండల కేంద్రాల చుట్టూ తిరిగేందుకు సరిపోయిందన్నారు. ఇప్పుడలా కాకుండా ఎక్కడికక్కడే ఎంపిక జరగటం శుభపరిణామమన్నారు. గుత్తికొండ నుండి బిళం వరకు వెళ్లే మార్గంలో ముఖద్వారాన్ని ఏర్పాటు చేసిన దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీపీ సాతులూరి బాబు,ముడేల వెంకటేశ్వరరెడ్డి, కెవి , చల్లా పిచ్చిరెడ్డి, రామాంజనేయులు, రామారావు, రామకోటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-రేపల్లె : నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ డివిజన్ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. పట్టణంలోని గరువు రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాన్ని శుక్రవారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఏర్పాటు చేయడంతో రేపల్లె, వేమూరు నియోజకవర్గాలను కలిపి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశారని తెలిపారు. నూతన రెవెన్యూ డివిజన్‌కు కావలసిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మోపిదేవి వెంకటరమణారావు మాట్లాడుతూ రేపల్లెను రెవెన్యూ డివిజన్ చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను అడిగిన వెంటనే ఏర్పాటు చేశారని వివరించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లడుతూ నూతన సబ్ డివిజనల్ అధికారిగా మురళీ కృష్ణకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. డివిజన్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ శాఖ
ప్రకటన
వ్యవసాయ శాఖ, కమీషనర్ వారి కార్యాలయం, గుంటూరు వారు తమ కార్యాలయంలో గల సుమారు 100 వివిధ కంప్యూటర్లు మరియు లాప్ టాప్‌లకు SSD డ్రైవ్ ఇన్‌స్టలేషన్, డేటా కాపీ మరియు OS చేయవలసిన అవసరం ఉన్నది మరియు డా॥ వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకం మల్టీ కలర్ పోస్టర్స్ 180 GSM art Paper with online varnish కొలతలతో 11,700 తెలుగు పోస్టర్స్ కావలసి ఉన్నది. కావున ఆసక్తి కల వ్యక్తులు/ ఏజెన్సీలు మరియు ప్రింటర్స్ చుట్టుగుంటలోని వ్యవసాయ కమీషనర్ కార్యాలయములోని సహాయ వ్యవసాయ సంచాలకులు (మీడియా విభాగము) నందు సంప్రదించి దరఖాస్తును పొందగలరు.
సం/- వ్యవసాయ కమీషనర్, ఆంధ్రప్రదేశ్.

BAPATLA EDUCATION SOCIETY
BAPATLA-522102, GUNTUR DISTRICT, A.P.

EAPCET & ICET-2022 SPOT ADMISSIONS IN THE FOLLOWING INSTITUTIONS

EAPCET & ICET Spot Admissions will be held on 05.12.2022 at 10.30 A.M. as per the details given below :

College Name	Available Branches
Bapatla Engineering College Ph: 9440730035	CIV, CSE, CSM, CS, DS, ECE, EEE, EIE, INF and MEC branches
Bapatla Engineering College Ph: 9440730035	MCA
Bapatla Women's Engineering College. Ph: 8332854767	AIM, CSE and ECE branches

Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates, photos and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener, EAPCET & ICET-2022. The seats of the not reported candidates will also be considered for spot admissions, if they do not report to the Principal.

ADMISSION NOTIFICATION FOR CATEGORY 'B' SEATS IN MCA COURSE FOR THE ACADEMIC YEAR 2022-2023

Applications are invited from the candidates for admission into 1st year MCA course under category 'B'.

College Name	Branch	Approved Intake	Category 'B' seats
Bapatla Engineering College	Master of Computer Applications (MCA)	60	18

Registration fee is Rs.1,600/- cash or Demand Draft in favor of Principal, Bapatla Engineering College, Bapatla. Applications can be obtained from college office or download from college website www.becbapatla.ac.in. Last date for submission of filled applications is 05-12-2022 by 1.00P.M.
BAPATLA, Date : 02-12-2022 Sd/- SECRETARY, BAPATLA EDUCATION SOCIETY

పెండింగ్ కేసులు పరిష్కరించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-చెరుకుపల్లి: బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. తొలుత సిబ్బంది చేత గౌరవ వందనం స్వీకరించిన ఆయన స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. వివిధ కేసు లలో సీజ్ చేయబడిన వాహనాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దొంగతనాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతల పరిరక్షణలో గ్రామ పోలీసులు భాగస్వాములు కావాలన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలతో మర్యాదగా మెదులుతూ కేసులను పరిష్కరించాలన్నారు. రేపల్లె డీఎస్పీ మురళీకృష్ణ, సిఐ శివశంకర్, ఎస్సై డి.వెంకట కొండారెడ్డి తదితరులు ఉన్నారు.

రైతులు వ్యవసాయ సూచనలు, సలహాలు పాటించాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతులు వ్యవసాయ సూచనలు, సలహాలు పాటించాలని రేపల్లె వ్యవసాయ శాఖ ఏడిఏ అక్తర్ హుస్సేన్ సూచించారు.శుక్రవారం మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వాగోలు బుష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రస్తుతం వరి పొలాల్లో ఆశించే వివిధ రకాల తెగుళ్ల నివారణకు రైతులు మితి మీరిన పురుగు మందులు వాడి నష్టపోకుండా సేంద్రియ ఎరువులు వాడి అధిక దిగుబడులు సాధించాలని చెప్పారు.రబీ సీజన్లో మినుము, పెసర పంటల యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు.రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉన్న ధాన్యము కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులు తమ ధాన్యమును విక్రయించుకోవాలని చెప్పారు.రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకమ్మ, కృష్ణ, వీఏఏ భాగ్యశ్రీ, రైతులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ సందర్శించిన సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: పెదకూరపాడులో శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలను , లబ్ధిదారులకు అందజేసిన జగనన్న ఇంటి స్థలాలను బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాన్ని పరిశీలించి లబ్ధిదారుల వివరాలు తెలుసుకున్నారు. రూ.1.80లక్షలు ఇళ్ల నిర్మాణానికి సరిపోవని ఇల్లు నిర్మించుకోవాలంటే రూ.6లక్షల వరకు అవుతుందని లబ్ధిదారులు వాపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి లబ్ధిదారులకు రూ.5 లక్షలు మంజూరు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పేతురు ఏసోబు, శేఖర్, రత్నబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మీ మోములో చిరునవ్వు ఎల్లప్పుడు ఉంటుంది: కోన

విశాలాంధ్ర - కర్లపాలెం : వైసీపీ ప్రభుత్వంలో మీ మోములో చిరునవ్వు ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని పెదగొల్ల పాలెం పంచాయితీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయితీలోని పెదగొల్లపాలెం, బత్తులవానిపాలెం, యారం వారిపాలెం, మార్పు చెన్నాయివారిపాలెం, మరకా వారిపాలెం, పెదమార్పువారిపాలెం గ్రామాల్లో ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం మూడున్నరేళ్ల కాలంలో అందించిన సంక్షేమ లబ్ధి వివరాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కోన మాట్లాడుతూ ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చుతూ ఎన్నికల హామీలను అమలు చేస్తున్నా రన్నారు. ఎంపీపీ యారం వనజ. జడ్పీటీసీ పిట్ల వేణు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పందర బోయిన సుబ్బారావు, సర్పంచ్ ఎల్లావుల నాని, ఎంపీటీసీలు తాండ్ర సాంబశివ రావు, షేక్ ఆసీఫ్ అలీ, సుబ్బారెడ్డి, మల్లెల ఆదాం, మందపాటి పరమానందకుమార్, మార్పు బెనర్జీ, చిక్కాల సాగర్ తదితరులున్నారు.

CHANGE OF NAME
I, HEMA LATHA BOILLA (Old Name), W/o. BOILLA PEDDA THIRUPALU R/o. Flat No.503, Fortune Heights, 5th Lane, Rajendra Nagar, Guntur - 522006, Guntur District, A.P. Have changed my name to PERAM HEMALATHA. Hereafter my name is known as PERAM HEMALATHA.

డాక్యుమెంట్ పోయినది
పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, రెంటాల గ్రామానికి చెందిన పుట్లూరి నందిని భర్త పరమేశ్వరరెడ్డికు చెందిన పల్నాడు జిల్లా, గురజాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ సేల్ డీడ్ డి.నెం. 1107/2006ను జిరాక్స్ నిమిత్తం రెంటచింతల బస్టాండ్ సెంటర్కు తీసుకుని వెళ్లగా పోయినవి. ఎవరికైనా దొరికినయెడల 8179797666 సెల్ నెంబరుకు తెలియపరచగలరు.

డాక్యుమెంట్ పోయినది
పల్నాడు జిల్లా, రెంటచింతల మండలం, రెంటాల గ్రామానికి చెందిన పుట్లూరి పరమేశ్వర రెడ్డి తండ్రి కృష్ణారెడ్డికు చెందిన పల్నాడు జిల్లా,గురజాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ సేల్ డీడ్ డి.నెం. 1108/2006 ను జిరాక్స్ నిమిత్తం రెంటచింతల బస్టాండ్ సెంటరుకు తీసుకుని వెళ్లగా పోయినవి. ఎవరికైనా దొరికినయెడల 9948345624 సెల్ నెంబర్కు తెలియపరచగలరు.

బహిరంగ ప్రకటన
నాక్లయింటు జయిన ప్రకాశంజిల్లా, యద్దనపూడి(మం), తనుబొద్ది వారి పాలెం గ్రామం, డోర్.నెం.3-25 కాపురస్తుడు కారుమూడి బ్రహ్మారెడ్డిగారి కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని లేటు గండు సాంబయ్య గారి భార్య ఈశ్వరమ్మ గారు ది.24-03-1975న ఒక వీలునామాను వ్రాయించి గుంటూరు యస్.ఆర్.ఓలో డ.నెం.59/బిక3/1975 గా రిజిష్టర్ చేయించి, ఆమె జీవిత కాలంలో ఎటువంటి మార్పుచేర్పులు,రద్దు చేయకనే ది.09-07-2017న మరణించిన దరిమిలా సదరు వీలునామాలోని అంశముల ప్రకారం సదరు ఆస్తి గుంటూరు పశ్చిమ(మం),పెద పలకలూరు శివారు తోకల వారి పాలెం కాపురస్తులు రాచమంటి పెద సిద్దయ్య @ సిద్దయ్య,S/o.చిన కేశయ్య@ కేశయ్య గారికి సంక్రమించి అయన స్వాధీన పరచుకొని ప్రభుత్వంవారి వద్ద నుండి ఖాతా నెం.242, బుక్ నెం.జి-46353గా పట్టాదారు పాసుపుస్తకం వగైరా పొంది రెవిన్యూ రికార్డులలో తనపేరు నమోదు చేయించుకొని సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిని అమ్మజూపగా నాక్లయింటు కొనుగోలు చేయుటకు సిద్దపడి కొంత క్రయ ధనమును చెల్లించి విక్రయ బయానా అగ్రిమెంటు కుదుర్చుకొని యున్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన ఆక్షేపణలు, తనఖాలు, కోర్టుజప్తులు, క్లయిములు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేది నుండి 5 రోజులలోగా ఈక్రింది చిరునామాలో వ్రాతపూర్వకమైన ఆధారాలతో సంప్రదించగలరు. గడువు లోగా ఎట్టి క్లయిములు రానియెడల షెడ్యూలు ఆస్తిని నిష్పేచిత ఆస్తిగా భావించి నాక్లయింటు శేషించిన క్రయ ధనము చెల్లించి సక్రమమైన విక్రయ దస్తావేజును సదరు రాచమంటి పెద సిద్దయ్య@సిద్దయ్య గారి వద్ద నుండి పొంద గలరని అనంతరము వచ్చు ఎట్టి క్లయిములు నాక్లయింటు హక్కులను బైండుచేయ జాలవు.
షెడ్యూలు: గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, జి.యం.సి ఏరియాలో చేరిన పెద పలకలూరు గ్రామ డి.నెం.30-1ఎ యు.6-49 సెంట్లు మింజుమలె యు.2-69సెంట్లలో యు.0-70 సెంట్లకు హద్దులు.తూర్పు:యస్.హెచ్.పి. కాలువ, దక్షిణం: రాచమంటి పెద సిద్దయ్య@సిద్దయ్యగారి నిల్వ స్థలం, పడమర: యర్రాకుల శివయ్యగారి భూమిహద్దు, ఉత్తరం:పాత రైల్వే రోడ్డు హద్దు.
K.A. WILSON, అడ్వకేట్
3/10 అరండల్‌పేట,గుంటూరు. సెల్ :9440752001

CHANGE OF NAME
I, BOILLA PEDDA THIREPELU (Old Name), S/o. Boilla Pitchaiah R/o. Flat No.503, Fortune Heights, 5th Lane, Rajendra Nagar, Guntur - 522006, Guntur District, A.P. Have changed my name to BOILLA PEDDA THIRUPALU. Hereafter my name is known as BOILLA PEDDA THIRUPALU.

పాస్‌పోర్టు పోయినది
ఉడుతూరి గాలి రెడ్డి తండ్రి నాసర్ రెడ్డి అను నేను పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, మండాది గ్రామ నివాసినైయున్నాను. అయితే గత నెల 22వ తేదీన రెంటచింతల నుండి మాచర్లకు ఆర్టీసీ బస్సులో వస్తుండగా నాకు సంబంధించిన V7711232 నెంబర్ గల పాస్‌పోర్ట్ కనిపించకుండా పోయినది. ఎంత వెతికినాను కనపడలేదు. ఎవరికైనా దొరికిన యెడల 9573549191 నెంబర్‌కు తెలియజేయగలరు.

బహిరంగ వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మాచర్ల వారి కోర్టు
E.P NO.96/2021, O.S NO.438/2018
బిట్వీన్,
కానుగుల ఏడుకొండలు - డి.హెచ్.ఆర్
మరియు
మల్లెల కోటేశ్వరరావు - ప్రతివాది.
పైన తెలిపిన జె.డి.ఆర్ కు చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని డి.హెచ్.ఆర్ కు ఇ.పి వారంటు సొమ్మును చెల్లించనందున పై కోర్టులో ది.22/12/2022న ఉదయం 10-30గం, లగాయతు బహిరంగ వేలం జరుప బడును. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారుపై తేదీన పై కోర్టులో జరుగు వేలంలో పాల్గొనవలసినదిగా యావన్మందికి ఇందు మూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు: నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఇలాఖా, పట్ల వీడు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 21-B1లోని ఎ.1-06 సెంట్ల లోగల భూమికి హద్దులు : తూర్పు : మోర్ల శివయ్య భూమి, పడమర : వీరాపల్లి సైదయ్య భూమి, ఉత్తరం :మట్టపల్లి సిద్దయ్య భూమి, దక్షిణం : మద వాగు
డి హెచ్ ఆర్ విలువ రూ. 2,50,000/-
అమీనా విలువ రూ.3,50,000/-
వేలం తేదీ : 22-12-2022.
ఫరదర్ హియరింగ్ : 29-12-2022.
గమనిక : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (మెయిన్ బ్రాంచ్) మాచర్ల లో ఈ భూమి తనఖా ఉండి ఉన్నందున బాకీ షరతులకు లోబడి పాడుకొనవలెను.
పేర్ల వెంకటేశ్వర్లు
డి.హెచ్.ఆర్ తరఫున న్యాయవాది,
మాచర్ల. సెల్ : 9440612707.

సుప్రీంకోర్టు ఆదేశాలు ఆహ్వానించదగినవే..

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర రాజధాని అంశం విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు, చేసిన వ్యాఖ్యలు ఆహ్వానించదగినవిగా ఉన్నాయని విద్యావేత్త, ప్రముఖ విశ్లేషకులు ఇ.చంద్రయ్య అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'రాజధానిపై సుప్రీంకోర్టు-రకరకాల భాష్యాలు'అనే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ రైతుల హక్కుల గురించి ధర్మాసనం ప్రత్యేకంగా ప్రస్తావించిన తీరు హర్షణీయమని కొనియాడారు. రాజధానిని తమ ప్రాంతం నుంచి తరలించినా...పేరుకే పరిమితం చేసినా...తమ గతి, తమ పిల్లల భవిష్యత్ ఏమవుతుందంటూ ఆందోలన చెందుతున్న రైతులకు అత్యున్నత న్యాయస్థానం చూపిన చొరవ, ప్రభుత్వాన్ని వేసిన ప్రశ్నలు కొంతమేరకు ఊరట కలిగిస్తాయన్నారు. పార్లమెంట్ చేసిన రాష్ట్ర విభజన చట్టాన్ని అందులో ఒకే ఒక రాజధాని అని అర్థం వచ్చేలా పేర్కొన్న ది క్యాపిటల్ అనే పదాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించిన సుప్రీంకోర్టు ఉద్దేశ్యం రైతులకు అనుకూలమేనని భావించాలన్నారు. విశ్రాంత ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ అభివృద్ధిని ఆశించి చట్టబద్ధంగా భూములు వదులుకున్న 29వేల మంది రైతులకు ఇచ్చిన హామీని ఎలా ఉల్లంఘిస్తారని, సీఆర్‌డీ చట్టాన్ని అమలు చేయకపోతే ప్రజలనమ్మకాన్ని వమ్ము చేసినట్టు కాదా? అని సుప్రీంకోర్టు ప్రశ్నించిందని తెలిపారు. ఈ చర్చా కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, వెంకటరత్నం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీపార్క్ అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు : నగర ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చే గాంధీ పార్కును వెంటనే అభివృద్ధి చేయాలని టీడీపీ గుంటూరు తూర్పు ఇన్‌చార్జ్, జాతీయ అధికారి ప్రతినిధి నసీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో గుంటూరు హిమని సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద, గాంధీ పార్కు వద్ద, మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. అనంతరం కూరగాయల మార్కెట్‌లోకి వెళ్లి వ్యాపారస్తులు వైసీపీ ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని, టీడీపీ చేపట్టిన 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమ ముఖ్యఉద్దేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం, నగరపాలక సంస్థ అధికార పక్షం గాంధీ పార్కులోని వస్తువులను అమ్ముకున్నారని ఆరోపించారు. అధికారపక్ష అవినీతి, కమీషన్‌ల పర్వంతో ప్రారంభించిన పనులు నత్తనడకగా సాగుతున్నాయని విమర్శించారు. సంక్షేమంలో కోతలు, నిత్యావసరాల్లో బాదుడు, అభివృద్ధిని అటకెక్కించి రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో చిట్టాబత్తిని చిట్టిబాబు, దేగల ప్రభాకర్, వేములకొండ శ్రీనివాస్, పోతురాజు సమత, ముప్పవరపు భారతి, యాళ్లవుల అశోక్, గుడిపల్లి వాణి, గోళ్ళ ప్రభాకర్, షేక్ ఫిరోజ్, హఫీజ్, శ్రీను నాయక్, దయారత్నం, జమీర్, నల్లపనేని విజయలక్ష్మి, వజ్జా లక్ష్మి, మల్లిక, నరేంద్ర, మురళి, హుస్సేన్, సురే శ్రీను, బ్రహ్మసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌కు బస్ సర్వీస్‌లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నుంచి మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పిటల్‌కు, విశాఖపట్నంకి, వయా కోటప్పకొండ మీదుగా చిలకలూరిపేటకు నూతన బస్ సర్వీస్‌లు ఏర్పాటు చేయాలని బీజేపీ ఆర్టీసీ అధికారులను కోరింది. వినుకొండ ఆర్టీసీ డిపో నుంచి మంగళగిరిలోని ఎయిమ్స్ హాస్పిటల్‌కు నూతనంగా బస్సులు ఏర్పాటు చేయాలని వినుకొండ బీజేపీ నాయకులు కోరారు. ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో నిరుపేద వ్యాధిగ్రస్తులు ప్రజలు ఆరోగ్యరీత్యా వెళ్తున్నారని, వినుకొండ నుంచి ఎయిమ్స్ హాస్పటల్‌కు నూతన బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వినుకొండ నుంచి విశాఖపట్నంకి నూతన బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. వినుకొండ నుంచి పెదకంచెర్ల, చిన్నకంచెర్ల, ఏల్చూరు, మిన్నేకల్లు, కోటప్పకొండ మీదుగా చిలకలూరిపేటకు నూతన బస్సులు ఏర్పాటు చేయాలని కోరారు. వినుకొండ నుంచి చెన్నైకు నూతన బస్సులు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోటేశ్వర నాయక్‌కు వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఎండ్లూరి వీరయ్య, జిల్లా బీజేపీ కార్యదర్శి జమ్మి గుంపుల, శ్రీనివాసరావు, వినుకొండ పట్టణ మాజీ అధ్యక్షుడు మేడం రమేష్, శావల్యాపురం మండలం బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు శివాజీ, వెంకయ్య నాయుడు, పురేటి పేరయ్య, నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ పాలడుగు రాజు, వినుకొండ పట్టణ బీజేపీ అధ్యక్షులు నల్లూరి వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

మాలల ధర్మ యుద్ధభేరిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వేమూరు : బాబాసాహేబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ పథకాలు తిరిగి పునరుద్ధరించాలనే డిమాండ్‌తో మాలమహాసభ ఆధ్వర్యంలో తెనాలిలో అన్నాబత్తుని పురవేదిక వద్ద చేపట్టిన మాలల ధర్మయుద్ధం మహాసభ ను జయప్రదం చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. అందుకు సంబంధించి శక్రవారం వేమూరు అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 6వ తేదిన జరుగునున్న సభకు జన సమీకరణలో భాగంగా వేమూరు అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖరుల సమావేశంలో మాట్లాడతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న నవరత్నాలు, ఎస్సీ, ఎస్టీల సమాధిరాళ్ళుగా మారాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 80లక్షల మంది పదవ తరగతిలోపు విద్యార్థినీ విద్యార్థులు ఉండగా 28లక్షల మందికి మాత్రమే అమ్మవడి వర్తింపచేస్తూ 52లక్షల మందికు మిఒండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు. ఇంటర్, డిగ్రీ కోర్సులు చదువుకునే వారికి హాస్టల్ సదుపాయం లేకుండా చేయడం వలన 23లక్షల గ్రాడ్యుయేట్ సీట్లు మిగిలి పోయాయన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో కన్వీనర్ కోటాను మిగిలిన వారికి ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వనందు వలన ఈ రెండు సంవత్సరాల్లో లక్షన్నర మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు యూనివర్శిటీ విద్యకు దూరమయ్యారని, అంబేద్కర్ విదేశీ విద్యాపథకం రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ పిల్లలు విదేశాల్లో చదువుకునే అవకాశం లేకుండా చేశారన్నారు. ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మాత్రమే ఖర్చు చేయాల్సిన 40వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులను కమ్మ, కాపు, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య కార్పోరేషన్లకు దొడ్డిదారిన దారి మళ్లించారని, ఈ విధానాలకు నిరసనగా జరుగుతున్న మాలల ధర్మయుద్ధం సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదిర్శ బుస్సా నాగరాజు, మాలమహాసభ నాయకులు గొడుగు శ్రీరామ్ ప్రసాద్, చల్లపల్లి కోటేశ్వరరావు, యన్నం ఆదాము తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రజలు ఇబ్బందులు: రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని శుక్రవారం వేళంగిని నగర్‌లో కోవెలమూడి ప్రారంభించి, ప్రజా సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇసుక, సిమెంటు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు, ఇష్టానుసారంగా పెంచిన కరెంటు బిల్లులు, ఇంటి పన్నులు, బస్సు చార్జీలను పెంచడం పరిశీలిస్తే వైసీపీ దుర్మార్గపు పాలన అర్థం అవుతుందన్నారు. రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేసారని, రాష్ట్రంలో ప్రజలందరూ అష్టకష్టాలు పడుతున్నారని, జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఖర్మ పట్టింది అని అన్నారు. మ్యాని మాట్లాడుతూ దళితుల ఓట్లతో గెలిచిన జగన్ రెడ్డి వారినే దోచుకుంటున్నారని, సరైన రోడ్లు, త్రాగు నీరు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్, తెలగతోటి సుధీర్, సాల్మట్టి మార్క్, దాసరి శంకర్, సతీష్, కార్పోరేటర్లు, వివిధ డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఓటు హక్కు పొందేలా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో 18ఏళ్లు నిండిన విద్యార్థులందరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేలా విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరం నుంచి అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మతో కలసి స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023లో యువ ఓటర్ల నమోదుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్ఆర్ 2023లో ఓటరుగా నమోదు చేసుకోవడానికి డిసెంబరు 8వ తేదీతో గడువు ముగుస్తున్నందున్న, అర్హత ఉన్న విద్యార్థులందరూ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలకు చెందిన 171 జూనియర్ కళాశాలలోను, 256 డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలోను ప్రత్యేకంగా ఓటరు నమోదు క్యాంపులను శనివారం నుంచి ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి విద్యాసంస్థకు ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించామని, సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వో నోడల్ అధికారిని, విద్యాసంస్థల ప్రతినిధులను సమన్వయం చేసుకొని అవసరమైన ఫారం 6లను అక్కడ అందుబాటులో ఉంచి, విద్యార్థులు వాటిని పూర్తి చేసిన తరువాత వెంటనే వాటిని అక్కడే ఆన్లైన్ చేయించాలన్నారు. విద్యార్థులు ఓటు నమోదుకు అవసరమైన ధృవపత్రాలు, ఫోటో తెచ్చేలా కళాశాలలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు, పోస్టర్లును ఏర్పాటు చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, డిప్యూటీ కలెక్టర్ మోవిడి వాణి, సాయిశ్రీ, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ సిద్ధార్థ పాల్గొన్నారు.

ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

జిల్లాలలో మంజూరు చేసిన ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఇప్పటికీ నిర్మాణాలు ప్రారంభించని భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కే.ఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన అర్జీల పరిష్కారం, జగనన్న గృహ నిర్మాణాలు, ధాన్య సేకరణ, నాడు నేడు పనుల పురోగతి, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలక్టరేట్ వీసీ హాల్ నుండి కలెక్టర్, సంయుక్త కలెక్టర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రేపు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై రౌండ్ టేబుల్ సమావేశం : కేసన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన విజయవాడ, గాంధీనగర్‌లోని అలంకార్ కాంప్లెక్స్‌లోని హోటల్‌లో ఉదయం 10 గంటలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. శుక్రవారం గుంటూరు చుట్టుగుంట వద్ద గల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శంకరరావు మాట్లాడారు. ఈ సమవేశంలో బీసీ నేతలతో పాటు రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తులు, మేధావులు పాల్గొంటున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ధర్మాసనం 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌పై చెప్పిన తీర్పును పున:సమీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా ఒక కులానికి రిజర్వేషన్ కల్పించాలంటే క్షేత్రస్థాయిలో ఒక కమిటీ వేసి, ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి, ఆయా సామాజిక వర్గాల స్థితిగతులను అధ్యయనం చేసి ఇచ్చే రిపోర్టుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. కానీ ఏ రకమైన కమిషన్ లేకుండానే 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించడం దుర్మార్గపు చర్యగా పేర్కొన్నారు. దీనిపై రాజకీయ పార్టీలు కూడా మాట్లాడకుండా మౌనం వహించడం ప్రధాన రాజకీయ పార్టీలన్నీ పాలక కులాల పక్షపాతమని స్పష్టమవుతుందన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఓబీసీ సంఘాలు కోరుతున్నట్టుగా రానున్న రోజులలో జనాభా లెక్కల సేకరణను కులాల వారీగా సేకరించి, దేశంలో వనరులు, అవకాశాలు అన్ని కులాలకు సమానంగా అందేలా చూడాలన్నారు. లేదంటే ఈడబ్ల్యూఎస్‌కు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సంపూర్ణ ధర్మాసనంలో సవాల్ చేయాలన్నారు. బీసీలకు అన్యాయం జరిగిన నోరు విప్పని అగ్రకుల పార్టీలకు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెపాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో 26 జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులు, బిసి ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోలా అశోక్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బత్తుల శంకర్రావు, నక్కల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీరు అందించకపోతే ఎలా..?

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి ఇంటింటికి కుళాయి కనెక్షన్ల ద్వారా త్రాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ. కోట్ల నిధులను మంజూరు చేసినప్పటికి పనుల పురోగతి లేకపోవడంతో అధికారులపై జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులతో కలెక్టరేట్ నుంచి ఆమె వీక్షణ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ప్రభుత్వం కృషిచేస్తుంటే అధికారులకు పట్టడం లేదని కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. జలజీవన్ మిషన్ కింద గత ఏడాది రూ.205.22 కోట్లతో 723 పనులు మంజూరు చేయగా కేవలం 340 పనులు మాత్రమే ప్రారంభించడం ఏమిటన్నారు. మిగిలినవి మొదలు చేయకపోవడంపై నిలదీశారు. ఇటీవల మరో రూ.382.34 కోట్లతో 697 పనులు జిల్లాకు మంజూరయ్యాయన్నారు. ప్రతి ఇంటికి ఎంతో ప్రయోజనం కలిగే పనుల ప్రాధాన్యతను అధికారులు గుర్తించలేకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. మండలస్థాయి అధికారులు సమీక్షలు జరపాలన్నారు. అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అధికారులు పరిశీలించాలన్నారు. మండలాలలో జరిగే పనుల గురించి అధికారులు తెలుసుకోకుండా తమాషా చేస్తున్నారా... అంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. పనులు ప్రారంభం కాని కొన్ని మండలాల అధికారులను ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను తక్షణమే పూర్తిచేయాలని కలెక్టర్ హెచ్చరించారు. కొన్నింటికి ప్రభుత్వ స్థలం లేదని చెప్పడంపై ఆమె అసహనం వ్యక్తంచేశారు. ప్రజా ప్రయోజనాలకోసం నిర్మించే భవనాలకు స్థలం గుర్తించాలని ఆమె ఆదేశించారు. 401 సామాజిక మరుగుదొడ్ల భవన నిర్మాణాలు జిల్లాకు మంజూరుకాగా కేవలం 209 పూర్తయ్యాయని, మిగిలినవి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎం.పి. ల్యాడ్స్ కింద రూ. 7.87 కోట్ల నిధులు జిల్లాకు మంజూరుకాగా 75 పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. గడపగడపకు మనప్రభుత్వం పనులు 280 మాత్రమే పురోగతిలో ఉండడం ఏమిటని నిలదీశారు. రూ. 12.16 కోట్ల నిధులతో చేపట్టే పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాకు 129 డిజిటల్ లైబ్రరీలు మంజూరుకాగా కేవలం 49 భవనాలనే ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే క్షేత్రస్థాయిలో పనులు జరగడంలేదన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలను తనిఖీ చేసిన అధికారులు సంబంధిత గ్రామ కార్యదర్శులకు మెమోలు జారీచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశీలనలో గుర్తించిన లోపాలు సరిచేసుకోవాలని, తదుపరి తనిఖీలలో అవే అంశాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. డివిజన్, మండలస్థాయిలో విధిగా స్పందన కార్యక్రమాన్ని ప్రతి సోమవారం సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈ నెల ఐదవ తేదీ నుంచి అన్ని మండలస్థాయి అధికారులతో వీక్షణ సమావేశం ద్వారా స్పందన కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గడువులోగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం మూడు నుంచి ఐదు గంటలవరకు సచివాలయాల సిబ్బంది ప్రజలకు అందుబాటులోనే ఉండాలన్నారు. జగనన్న లేఅవుట్లలోని గృహనిర్మాణ పనులు వేగంగా జరిగేలా 50 లబ్దిదారులకు ఒక మేస్త్రీని అనుసంధానిస్తూ అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఈ నెల చివరిలోగా పనులు పూర్తయ్యేలా లబ్దిదారులను చైతన్య పరచాలని ఆమె పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, డి.ఆర్.డి.ఎ. పి.డి. బి. అర్జునరావు, డ్వామా పి.డి. శంకరనాయక్, డి.పి.ఓ. రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎన్నారై వైద్యశాలలో ఈడీ సోదాలు..

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకానిలోని ఎన్నారై వైద్యశాలలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శుక్రవారం విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఢిల్లీ నుంచి వచ్చిన 40 మంది సభ్యులు కలిగిన అధికారుల బృందం తొలుత ఎన్నారై అధికారులు ఉద్యోగుల ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సుదీర్ఘ సమయం పాటు వారిని రహస్యంగా విచారించారు. పలువురు కీలక ఉద్యోగుల ఇళ్లకు వెళ్లి మరీ ఈడి అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. ప్రధానంగా కరోనా విజృంభించిన సమయంలో రోగుల నుంచి పెద్ద మొత్తంలో దండుకోవటం, అదేవిధంగా మెడికల్ సీట్ల పేరుతో విద్యార్థుల నుంచి రూ.కోట్లలో వసూలు చేశారన్న ఆరోపణలపై ఈడీ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. వి ని అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ సీఎండీ మణిని ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనను రహస్యంగా విచారిస్తున్నట్టు తెలుస్తోంది. విదేశీ పెట్టుబడులు, నిధుల మళ్లింపుపై ఈడీ ఆరా తీస్తోంది. ఎన్నారై, మేనేజ్‌మెంట్ కోటాల్లో మెడికల్ సీట్లకు కోట్ల నిధులు వసూలు చేసినట్టు మణిపై ఈడీకి సమాచారం ఉన్నట్టు తెలుస్తోంది. ఆసుపత్రిలోకి ఎవరినీ రానివ్వకుండా ఈడీ అధికారులు సీఆర్పీఎఫ్ సిబ్బందిని మోహరించారు. విజయవాడలో అక్కినేని ఉమెన్స్ హాస్పిటల్ గత ఆగస్టులోనే ప్రారంభమైంది. యాజమాన్యంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించేందుకు న్యాయస్థానం రిటైర్డ్ డీజీపీని నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా సోదాలు జరగటం సంచలనాన్ని రేకెత్తించింది. శుక్రవారం రాత్రి వరకు విస్తృతంగా పలు రికార్డులను తనిఖీలు చేసిన అధికారులు శనివారం కూడా ఈ సోదాలను కొనసాగిస్తారని తెలిసింది. కీలక ఉద్యోగుల కార్లలోనూ తనిఖీలు నిర్వహించారు. అయితే దీనికి సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించేందుకు అధికారులు ఇష్టపడలేదు.

రోగుల జాబితాపై ఈడి ఆరా: కరోనా సమయంలో ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందిన 1,500 మంది రోగుల జాబితాను ఇవ్వాలని ఈడీ అధికారులు ఆస్పత్రి యాజమాన్యాన్ని అడిగిన ట్లు తెలిసింది. 2020-21లో ఎన్నారై అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ బ్యాంకు ఖాతా నుంచి కొందరు ఉద్యోగులు తమ వ్యక్తిగత ఖాతాకు పెద్ద మొత్తంలో నిధులు మళ్లించుకున్నట్లు వచ్చిన ఫిర్యాదుపై విచారించినట్లు సమాచారం. పలు విభాగాల హెచ్ఓడీలను విచారించినట్లు చెబుతున్నారు.

రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చిన వైసీపీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : మద్యపానంను అడ్డం పెట్టుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని దోచుకుంటూ మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చివేశారని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆరోపించారు. మండలంలోని ఐలవరం గ్రామంలో శుక్రవారం రాత్రి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న బాధలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం దుర్మార్గపు పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకుంటూ ప్రభుత్వ ఆరాచకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు టిడిపి ఆధ్వర్యంలో బాధుడే బాదుడు, ఇదేం ఖర్మ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వైసిపి పాలనపై ప్రజలు విసుగెత్తి పోయారని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన పై మాకు ఇదేం ఖర్మ అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందని అడ్డగోలుగా పెరిగిపోయిన నిత్యవసరాల ధరలపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. దశల వారీగా మద్యపాన నిషేదం చేస్తానని హామీనిచ్చి మాటతప్పి మడం తిప్పి మద్యం డిస్టిలరీలను స్వంత బినామి పేర్లకు మార్చుకుని మద్యం వ్యాపారంతో దోపిడి చేస్తూ ప్రజల జీవితాలతో ఏవిదంగా చెలగాటం ఆడుతున్నాడో ప్రజలు బహిరంగంగా తెలియజేస్తున్నారన్నారు. ఇసుక మాఫియా దోపిడి కారణంగా భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో నిరుదోగ్యం తాండవిస్తుందని ఆయన చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఎపిని తీర్చిదిద్దితే వైసిపి పాలనలో 7 సార్లు విద్యుత్ రేట్లు పెంచి ప్రజలపై భారాలను మోపారని ఆయన విమర్శించారు. రాజధాని అమరావతిని ధ్వంసం చేసి మూడు ముక్కలాట ఆడుతున్నారని రానున్న రోజుల్లో చేస్తున్న అరాచక పాలనకు వైసిపి తగ్గిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆనందబాబు అన్నారు. టిడిపిలో చేరిన వైసిపి నాయకులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, పంచుమర్తి శంకరరావ ృతదితరులకు టిడిపి కండువా కప్పి పార్టీలో&ఇ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ముమ్మనేని వెంకట సుబ్బయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, నాయకులు వై. కరుణ శ్రీనివాసరావు, డి. సాంబశివరావు, మాచర్ల నాగరాజు, అత్తలూరి బాలకృష్ణ, కూరపాటి రఘురామయ్య, దీపాల శివప్రసాద్, అనగాని ఎడుకొండలు, మాచర్ల నాగేశ్వరరావు, ఎం. పుణ్య శ్రీనివాసరావు, వాకా శేషు, యడ్ల జయశీలరావు, సయ్యద్ సిరాజ్‌ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలోని ఇన్నర్ రింగ్ రోడ్ నుండి సంజీవయ్య నగర్ రైల్వే గేటు వరకు వచ్చే రెడ్డిపాలెం డొంక రోడ్‌ను 80 అడుగులకు రెండు ఫేజుల్లో విస్తరణకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాలిక అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. రెడ్డి పాలెం రోడ్ విస్తరణ కూడా వేగంగా చేపట్టడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అనధికార లే అవుట్స్‌ని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని టి.పి.ఎస్.లను ఆదేశించారు. రోడ్ల విస్తరణ పనుల్లో నష్ట పరిహారాలు, టి.డి.ఆర్.బాండ్ల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, అధికారులు పాల్గొన్నారు.

నేడు, రేపు స్పెషల్ క్యాంపెయిన్ డేస్

గుంటూరు నగరంలో శనివారం, ఆదివారం 'స్పెషల్ క్యాంపెయిన్ డేస్' జరుగుతాయని నగర కమిషనర్ కీర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2023 స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌లో భాగంగా నగరంలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 3, 4 తేదీల్లో బి.యల్.ఓ.లు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. 17, 18 ఏళ్ళు నిండిన వారికి నూతన ఓటు దరఖాస్తులు చేసుకోవాలని, ఓటు మార్పులు, చేర్పులు, తొలగింపులు, చిరునామా మార్పులపై దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' ప్రారంభం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : స్థానిక పాత 9వ వార్డులో టీడీపీ ఇన్‌చార్జ్ వేగేశన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను గురించి విచారించి ఒక ప్రత్యేకమైన నివేదిక పత్రం పూర్తి చేయించి వివరాలను పార్టీ సెంట్రల్ కార్యాలయానికి పంపుతామన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కార్యక్రమంను ప్రారంభించి మాసం రోజుల్లో పూర్తి చేస్తామని వేగేశన తెలిపారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను గూర్చి ప్రజా క్షేత్రంలో అభిప్రాయంను తెలుసుకుంటున్న టీడీపీ కుటుంబ సభ్యులందరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్‌లు, మాజీ ఎంపీపీ మానం విజేత, మాజీ మున్సిపల్ చైర్మన్ జటా ప్రమీల రాణి, కృష్ణ, అశోక్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

5న వీరాంజనేయ స్వామి హనుమద్వ్రతం

విశాలాంధ్ర-పొన్నూరు : ఈ నెల 5న శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి వార్ల దేవస్థానం, హనుమద్వ్రతం సందర్భంగా పొన్నూరు పట్టణంలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఏకాహ్నిక దీక్షతో 58 మంది దంపతుల చేత 27 హేరీమకుండములతో హనుమత్ మహాయజ్ఞమును శ్రీవైఖానస భగవత్ శాస్త్రరీత్యా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం ఈవో తుల్లిమిల్లి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాల వివరాలు ఈ విధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. 4న సాయంత్రం 6 గంటలకు విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనమ్, అజస్రదీపారాధన, ఆచార్యాది ఋత్విగ్వరణము, యజమాన దీక్ష, రక్షాబంధనము, మృత్సంగ్రహణము, అంకురారోపణము అగ్నిప్రతిష్టాపన, కుంభారాధన, హారతి, చతుర్వేదస్వస్తి, యజమాన ఆశీర్వచన తీర్థప్రసాద గోష్టి, 5న ఉదయం 4 గంటలకు పంచామృత, 6 గంటలకు స్వామివారికి అలంకరణ, 9 గంటలకు 9 గంటలకు 108 మంది దంపతులచే హనుమత్ వ్రతం చేయనున్నట్లు చెప్పారు. రూ.1,116 చెల్లించి పూజా కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. పూజాద్రవ్యములు దేవస్థానము వారు సమకూర్చెదరని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు 58 మంది పుణ్యదంపతుల చేత, 27 హేరీమ కుండములతో సువర్చలా సమేత హనుమత్ యజ్ఞనము చేయబడునని చెప్పారు. యావన్మంది భక్తులు ఈ మహాయజ్ఞములో పాల్గొని స్వామి వారిని దర్శించాలని కోరారు.

ప్రజల్లోకి 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'

విశాలాంధ్ర-కారంపూడి: ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు శుక్రవారం మండల టిడిపి నాయకులు ప్రారంభించారు. స్థానిక సుద్దగుంతల కాలనీలోని ప్రతి ఇంటికి టిడిపి నాయకులు వెళ్లి రాష్ట్రంలో వైసిపి పాలనలో పెరిగిన నిత్యవసర ధరలు, నిరుద్యోగం, యువతకు ఉపాధి కల్పించడంలో విఫలం అవ్వడం, స్థానిక సమస్యలు పట్ల ప్రజలను చైతన్యపరుస్తు వారిని కలుస్తున్నారు. వున్నం లక్ష్మీనారాయణ, గోళ్ల సురేష్‌యాదవ్, కటికల బాలకృష్ణ, చప్పిడి రాము, మస్తాన్‌జాని, రాముడు, తోట నరసింహారావు, పార్టి కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు కూలీ పెన్షన్లు నిలిపివేస్తారా



విశాలాంధ్ర-మంగళగిరి : రైతులకు రైతు కూలీల పెన్షన్లను తొలగించినందుకు టీడీపీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు అమరావతిని ఏర్పాటుచేసిన తరువాత భూమిలేని నిరుపేదలకు రూ.2500 పెన్షన్ ఇస్తున్నారని, కానీ నేటి రాష్ట్ర ప్రభుత్వంలో ఐదు నెలలు పెన్షన్ ఇవ్వాల్సి ఉండగా మూడు నెలలు ఇచ్చారని అన్నారు. ఇంకా రెండు నెలలు పెన్షన్ ఇవ్వకుండా ఇప్పుడు ఇంటికి వచ్చి నవంబర్ నెల ఒక పెన్షన్ మాత్రమే ఇస్తున్నారని, పెండింగ్ రెండు నెలల పెన్షన్ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. దీనికి వైసీపీ నేతలు పాలాభిషేకాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇంటింటికి పెన్షన్ పేరుతో ప్రభుత్వం రైతు కూలీలపై కొరడా ఝులిపించిందన్నారు. మంగళగిరి, తాడేపల్లి మండలాలలోని ఎర్రబాలెంలో-242 రైతు కూలీ పెన్షన్లు, నవులూరులో-348, బేతపూడిలో-48, కృష్ణయపాలెంలో-15, నిడమర్రులో-197, కురగల్లులో-70 ఉండవల్లిలో-270, పెనుమాకలో-124 మొత్తం 1314 పెన్షన్లను నిలిపివేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో ఇంకా భారీగా తొలగించడానికి ఇది ఒక ప్రభుత్వ ఎత్తుగడ అర్థం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఎర్రగుంట్ల భాగ్యరావు, ఈపూరి పెద్దబ్బాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంతాన సాఫల్య కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏఆర్‌టీ ఇన్‌ఫెక్షన్ కమిటీ వారు గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్‌ఓ)డాక్టర్ సుమయా ఖాన్ అధ్వర్యంలో గుంటూరులోని సంతాన సాఫల్య కేంద్రాలను సంతాన సాఫల్య కేంద్రాలను శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. గుంటూరు కొత్తపేటలోని వయోసిస్ ఫెర్టిలిటి కేంద్రాన్ని...ప్రగతి ఐవీఎఫ్ కేంద్రాన్ని...సుజాత ఐవీఎఫ్ కేంద్రాన్ని...కృష్ణా హాస్పిటల్‌ను... విజ్ఞాత ఫెర్టిలిటి కేంద్రాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ సుమయా ఖాన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏఆర్‌టీ, సరోగసి చట్టం-2021 ప్రకారం సంతాన సాఫల్య కేంద్రాల నిర్వాహకులు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశించారు. అనుమతులు లేకుండా సంతాన సాఫల్య కేంద్రాలు నిర్వహిస్తే మాత్రం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలో ఐవీఎఫ్ కేంద్రాలలోని పరికరాలను, సదుపాయాలను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయంతి, డాక్టర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.